సూర్య
www.suryaa.com
31 Jul 2025 - Page 6

# సామాజిక భద్రతా పథకాల్లో ప్రజలు భాగస్వాములు కావాలి

బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : ప్రజా సంక్షేమాన్ని ఉద్దేశించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సామాజిక భద్రతా పథకాలను ప్రతి ఒక్కరూ బ్యాంకుల ఖాతా ఉండడం ద్వారా సామాజిక పథకాలు పొందగలుగుతారని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ డైరెక్టర్ చిన్మయ్ కుమార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో కెనరా బ్యాంకు సౌజన్యంతో జిల్లా లీడ్ బ్యాంక్ సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత జన సురక్ష ఇన్స్యూరెన్స్ పథకాల పై అవగాహన కార్యక్రమంలో రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా జీఎం ఎం సుప్రభాత్, ఏజీఎం లక్ష్మి శ్రావ్యలతో కలసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ  బ్యాంకుల ద్వారా అందించే సామాజిక భద్రతా పథకాలు ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ బ్యాంకుల ద్వారా చిన్న మొత్తాలను పొదుపు చేయడం అలవాటు చేసుకుంటే భవిష్యత్తు అవసరాలు తీర్చడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల బ్యాంకు మేనేజర్లు అంజన్ కుమార్, పి శిల్ప, కీసర  ఆర్థిక అక్షరాస్యత కేంద్రం మండల కో-ఆర్డినేటర్లుఎల్లబోయిన విశ్వనాథ్, నాగరాజు, కౌన్సిలర్లు ఉమ, భాను, నవీన్, బ్యాంకు సిబ్బంది శ్రీధర్, నరేష్, బ్యాంకు కరస్పాండెంట్లు ,మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.